క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌లో ఎస్సీ(మాదిగ) కుల సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. మొదటి పెద్ద మనిషిగా గోవిందు రవి, రెండో పెద్ద మనిషిగా గొర్రె స్వామి, సమన్వయ సభ్యులుగా పెనక వెంకటయ్య, గాదెపాక బాబు, కలకోట్ల యాదగిరి, కత్తుల అంజయ్య, గుగ్గిళ్ల సమ్మయ్య, గొర్రె ప్రభాకర్, మేడి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

స్వయంపాలన దినోత్సవం



రాయపర్తి : మండలకేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్లు కరస్పాండెంట్ టి.రవిచందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తమ అనుభవాలను తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు రాజు, సబిత, భాగ్యలక్ష్మి, స్వర్ణలత, జ్యోతి, స్వాతి, సమీన, స్రవంతి, రవళి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నర్సంపేట : బీసీలకు టికెట్ల కేటాయింపులో రాజకీయ పార్టీల విధానం మార్చుకోవాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ డ్యాగల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని మేర సంఘం భవనంలో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం పట్టణ నాయకుడు గట్ల నగేష్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే బీసీల సింహ గర్జన సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరించారు. కార్యక్రమంలో మొలుగూరి వెంకటేశ్వర్లు, గట్ల రజనీకాంత్, శ్రీనివాస్, రవి, వెంకటేశ్వర్లు, రామగిరి రాజేందర్, అడప లక్ష్మణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ పునఃప్రతిష్ఠకు మార్కింగ్



వర్ధన్నపేట : పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించి పునఃప్రతిష్ఠకు మంగళవారం శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ ఆధ్వర్యంలో అధికారులు మార్కింగ్ చేశారు. దీంతో అంబేడ్కర్ కూడలి అందంగా ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు.

తలసేమియాతో విద్యార్థి మృతి

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన గణేష్(15) తలసేమియాతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో నిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కాగా విద్యార్థి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గణేష్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు.

పరామర్శ



నర్సంపేట : పట్టణంలోని 22వ వార్డుకు చెందిన కాసుల ఉపేంద్ర మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేంద్ర మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ప్రధాన క్యాదర్శి మాదాసి రవి, టీబీసీ ప్రధాన కార్యదర్శి నాడెం నగేష్, పట్టణ కార్యదర్శులు గొర్రె నవీన్, 14వ డివిజన్ అధ్యక్షుడు డిష్ బాబా, గజ్జల దత్తు, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన వర్ధినేని అమృతమ్మ ఇటీవల మృతి చెందారు. కాగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

నేడు మంత్రి ఎర్రబెల్లి పర్యటన

సంగెం : మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటిస్తున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి తెలిపారు.



నర్సంపేట: మాంటిస్సోరి స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం



నల్లబెల్లి: రంగాపురంలో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ప్రకాశ్



ఖానాపురం: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



నెక్కొండ: రెడ్లవాడ ఆర్డీఎఫ్ పాఠశాలలో..

సమాజ నిర్మాతలు.. ఉపాధ్యాయులు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని (గురు పూజోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు, లయన్స్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులతో నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



నల్లబెల్లి: హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు సన్మానం



దుగ్గొండి: మందపల్లిలో..



వర్ధన్నపేట: ఉప్పరపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సన్మాన గ్రహీతలతో ప్రజాప్రతినిధులు



నెక్కొండ: రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



పర్వతగిరిలో..



చెన్నారావుపేట: సిద్ధార్థ హైస్కూల్‌లో..



పర్వతగిరి: పూలమాల వేస్తున్న ఎంపీపీ, సర్పంచ్



చెన్నారావుపేట: లింగాపురంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్ రమేశ్



నర్సంపేట రూరల్: ఉపాధ్యాయురాలికి సన్మానం



రాయపర్తి: జెడ్పీఎస్ఎస్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ వర్ధన్నపేట బాధ్యులు

వర్ధన్నపేట ఎస్‌బీఐ ఎదుట ఆందోళన

వర్ధన్నపేట : సొసైటీ పేరుపై రుణం మంజూరు చేసి తీరా అది వ్యక్తిగత రుణంగా ఇచ్చామని బ్యాంకు అధికారులు దాటవేస్తున్నారని తిరుమలాయపల్లికి చెందిన యాదవ సంఘం సభ్యులు మంగళవారం బ్యాంకు ఎదుట ఆందోళనకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి.. రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం సొసైటీ సభ్యులు బ్యాంక్ అధికారులు తమ ప్రమేయం లేకుండా ఓ వ్యక్తికి సొసైటీ పేరు పై గొర్రెల రుణం రూ.60 లక్షలు ఎలా ఇస్తారని బ్రాంచ్ మేనేజర్‌ను అడిగారు. ఆయన వారితో మాట్లాడుతూ సొసైటీ పేరుపై ఎవరికి రుణం తాము ఇవ్వలేదని సమాధానమిచ్చారు. అంతకు ముందుగా మరో అధికారి తమకు సొసైటీ పేరుపై రుణం ఇచ్చామని తెలిపారని ఇందులో ఏది నిజమో తెలపాలని డిమాండ్ చేస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఎదుట ఆందోళనకు చేపట్టారు. ఈ విషయంపై మేనేజర్‌ను వివరణ కోరగా తాము ఏ సొసైటీ పేరుపై రుణం ఇవ్వలేదని కేవలం ఓ వ్యక్తి మాత్రం నేషనల్ లైఫ్ స్టాఫ్ మిషన్ పథకం కింద రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాడని అన్నారు. ఈ రుణం కింద 50 శాతం రాయితీ ఉంటుందని, ఆ వ్యక్తి అతని సొంత ఆస్తిని కొలాటిరల్ సెక్యూరిటీ కింద పెట్టాల్సి ఉంటుందన్నారు. అయినా ఆ వ్యక్తి దరఖాస్తు చేసుకున్నాడు కానీ ఎలాంటి సెక్యూరిటీ ఇవ్వలేదు కాబట్టి రుణం మంజూరు కాదని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న గాజు యాకయ్య మాట్లాడుతూ.. తనకు 8 ఎకరాల భూమి ఉందని ఆ భూమిని తాకట్టు పెట్టి గొర్రెల పెంపకానికి వ్యక్తిగత రూ.60 లక్షలు రుణానికి దరఖాస్తు చేసుకున్నాని, తాను సొసైటీ పేరుపై రుణం తీసుకోవడం లేదని చెప్పారు.



ఎస్‌బీఐ ఎదుట ఆందోళన చేస్తున్న యాదవ సంఘం సభ్యులు

కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం



నర్సంపేట: కాంగ్రెస్ పార్టీ అమలుచేసే పథకాలను ప్రజలకు వివరిస్తున్న నాయకులు



ఖానాపురం: ప్రచారం చేస్తున్న నాయకులు

నర్సంపేట : కాంగ్రెస్ పాలనలోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధించిందని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి హామీని అమలు చేసి చూపిస్తుందని ఆయన తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని 24వ వార్డులో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మబాయి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, ఉపాధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ ఫలాలు

ఖానాపురం : కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ ఫలాలు సాధ్యమని ఆ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ మోడెం ఎల్లగౌడ్ అన్నారు. మండలంలోని బుధరావుపేటలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చే సంక్షేమ పథకాలతో ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, మహేష్, వినోద్, మురారీ, శంకర్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వుతో నిరసన

గీసుకొండ : జిల్లాలోని నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) లో అన్ని కేటగిరీల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగుల సర్వీసులను రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె మంగళవారం ఆరో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా నగరంలోని యూపీహెచ్‌సీ వద్ద ఉద్యోగులు చెవిలో పువ్వుతో నిరసన తెలిపారు. సంఘం నాయకులు సరిత, వేణు, మౌనిక, వైకుంఠం, రాజేశ్, శ్రీనివాస్, ప్రశాంత్, కుమార్, మాధవ్, అభిషేక్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

అధికారులను సస్పెండ్ చేయాలి

నర్సంపేట : ఆస్పత్రి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పట్టించుకోని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 250 పడకల ఆస్పత్రి నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. ఇదే విషయాన్ని ప్రశ్నిస్తున్న మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఆస్పత్రి నాణ్యత లోపాలపై కమిటీ వేయాలని డిమాండ్ చేశారు.

‘ఎమ్మెల్యే నిజాయితీపై మాట్లాడే అర్హత లేదు’

చెన్నారావుపేట : నర్సంపేట మెడికల్ కళాశాల నిర్మాణ పనుల్లో ఎమ్మెల్యే నీతి, నిజాయితీపై మాట్లాడే అర్హత రేవూరి ప్రకాశ్‌రెడ్డికి లేదని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.రఫీ, మాల మహానాడు నాయకులు స్వామి, నర్సింగరావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నర్సంపేటలో మెడికల్ కళాశాల నిర్మాణాన్ని నిలిపి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్ర రేవూరి చేస్తున్నారన్నారు. ఉద్యమకారులతో చర్చా గోష్టి పెట్టి ఉద్యమకారుల మధ్య వైరుధ్యాన్ని సృష్టించే కార్యక్రమాన్ని చేస్తున్నాడన్నారు. ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసాడన్నారన్నారు. మరోసారి పెద్దిపై విమర్శలు చేస్తే పర్యటనలు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యాకయ్య, రాజీరు, రమేష్, రాజేందర్, కొంరయ్య, వెంకట్రాములు పాల్గొన్నారు.



ఆస్పత్రి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న నాయకులు

ఈవీఎంలపై అవగాహన



రాయపర్తి : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రతి ఒక్కరూ స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఈవీఎంలపై అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ సూర్య, ఆర్ఐ చంద్రమౌళి, సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలి



వర్ధన్నపేట : ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలని, గురువు విద్యార్థులను భావి పౌరులుగా, భవిష్యత్ నిర్మాతలుగా తీర్చిదిద్దాల్సిన అవసరముందని రిటైర్డ్ ప్రిన్సిపాల్ పీవీ ప్రసాద్, వర్ధన్నపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జితేందర్‌రెడ్డి, జఫర్‌గఢ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంజనేయరాజు అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పోశయ్య అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాణాలు, ఇతిహాసాల్లో ఉన్న గురువుల ప్రాముఖ్యతను తద్వారా వ్యక్తిత్వ నిర్మాణం, సమాజ హితము తెలుపుతూ ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేలవాలిన మొక్కజొన్న



ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన నరేష్ రెండున్నర ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాడు. కాగా, మంగళవారం ఈదురు గాలులతో కూడిన వర్షంతో పంటంతా నేలవాలింది. పంట సాగు కోసం రూ.1.50లక్షలను అప్పు చేశానని, వర్షంతో తీవ్రంగా నష్టపోయానని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అధికారులు నష్టపోయిన పంటను పరిశీలించి న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

‘సమస్యల వలయంలో సైనిక్ స్కూల్’

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌లో గల తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలుర సైనిక్ స్కూల్ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు రాజు, భీక్య, విక్రం, కిషన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సైనిక్‌స్కూల్‌లో డైరెక్టర్‌ను మంగళవారం కలిసి సమస్యలు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల సైనిక్‌స్కూల్‌లో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పాఠశాలలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని, సైనిక్‌స్కూల్ పరిసరాలు సైతం అపరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



సమస్యలు వివరిస్తున్న తల్లిదండ్రులు

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

చెన్నారావుపేట : గొడవలు వద్దు.. రాజీమార్గమే ముద్దు అనే నినాదంతో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై మహేందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9 వరకు లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోతె కళావతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాలేదు. మరికొన్ని శాఖల్లో కింది స్థాయి అధికారులు హాజరై నివేదికను చదివి వినిపించారు. దీంతో తూతూ మంత్రంగా మండల సభ కొనసాగింది. అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడంతో ప్రజాప్రతినిధులు కూడా నిరుత్సాహాన్ని వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్‌లు మండల సభ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా పలు సమస్యలపై అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



నివేదిక చదువుతున్న ఏఓ కృష్ణ కుమార్

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



సంగెం: చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

గీసుకొండ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రతీ ఒక్కరు అండగా నిలవాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం బొడ్డుచింతలపల్లిలో అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానికులు తమ గ్రామంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రెయినేజీలు, సీసీ రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎంపీపీ భీమగాని సౌజన్య, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, సర్పంచ్ కేదాసి అనిల్, వీరాటి లింగారెడ్డి, ఎంపీడీఓ వీరేశం, తహసీల్దార్ రియాజుద్దీన్, వీరగోని రాజ్‌కుమార్, చల్లా వేణుగోపాల్, రమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: మహిళలతో మాట్లాడుతున్న రమేశ్

కదారిగూడెం గ్రామాభివృద్ధికి కృషి: అరూరి

వర్ధన్నపేట : మండలంలోని కదారిగూడెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం కదారిగూడెం సర్పంచ్ మంద సతీష్ ఆధ్వర్యంలో వీఓఏల నూతన భవన నిర్మాణానికి రూ. 10లక్షల ప్రొసీడింగ్ కాపీని రుద్రమ దేవి గ్రామైక్య సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు అరూరి రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అరూరి మాట్లాడుతూ.. అర్హులందరికి ఇళ్ల నిర్మాణాలకు కృషి చేస్తానని, అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికి అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీ గోలి కొమురయ్య, పద్మ, వెంకటలక్ష్మి, దేవరాణి, కంసమ్మ, రాధిక, దేవేంద్ర, వీఓఏ హైమ తదితరులు పాల్గొన్నారు.

గోకులాష్టమి సంబురాలు

నెక్కొండ : శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సెయింట్ థెరిసా పాఠశాలలో మంగళవారం ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ చల్లా యాకూబ్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలో జరిగిన వేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణ గోపికల వేషధారణలలో పలువురిని ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుడి చూపిన మార్గంలో ప్రజలు నడుచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చల్లా మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని పలు పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం తల్లిదండ్రులు తమ చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి పాఠశాలలకు పంపించారు. పాఠశాలల్లో ఉట్టి కొట్టే వేడుకను విద్యార్థులు ఆనందంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నెక్కొండ: శ్రీకృష్ణగోపికల వేషధారణలో చిన్నారులు



సంగెం: ఉట్టి కొడుతున్న చిన్నారులు